# బీసీ బిడ్డను గెలిపించుకుందాం..

- మంథని నియోజకవర్గంలో 27 బ్రిడ్జిలు కట్టించిన ఘనత పుట్ట మధూకర్‌దే
- బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్

కమాన్‌పూర్, నవంబర్ 23: మంథని అసెంబ్లీ బరిలో నిల్చున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌ను గెలిపించుకుందామని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకే యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం కమాన్‌పూర్ బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మంథని నియోజక వర్గాన్ని అగ్రవర్ణాలే ఏలుతున్నాయన్నారు. ఈ నియోజక వర్గంలో 65 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇక్కడ రాజ్యాధికారం దక్కకుండా వారే ఆధిపత్యం చెలాయిస్తున్నారన్నారు. నియోజక వర్గం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటి వరకు ఇక్కడ 2014లో మాత్రమే బీసీ వర్గానికి చెందిన పుట్ట మధు ఎమ్మెల్యేగా గెలిచాడన్నారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో మంథని గడ్డపై పుట్ట మధును గెలిపించుకుంటేనే మన ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకున్నవాళ్లమవుతామన్నారు. పుట్ట మధు ఎమ్మెల్యేగా ఉన్న నాలుగేళ్లలో 27 బ్రిడ్జిలు కట్టించారని గుర్తు చేశారు. తూర్పు ప్రాంతంలో రింగ్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసిన ఘనత పుట్ట మధుకే దక్కుతుందన్నారు. మరోసారి ఎమ్మెల్యేగా గెలిస్తే మన మంథని నియోజకవర్గం ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి తన తల్లి పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి 250 పేదింటి ఆడబిడ్డల వివాహాలు, కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పల్లెల్లో ఆపదలో ఉండే వారకి వైద్య సౌకర్యం కోసం అంబులెన్స్‌లు, వైకుంఠ రథాలు ఏర్పాటు చేశారని వివరించారు.గెలుపు, ఓటమితో సంబంధం లేకుండా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని, ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటున్నారని తెలిపారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో పుట్ట మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, బీసీ సంఘాల జేఏసీ అధ్యక్షుడు పిల్లి చంద్ర శేఖర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు విజ్జగిరి సమ్మయ్య, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి, బీసీ, ఎస్సీ సంఘాల ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



కమాన్‌పూర్: మాట్లాడుతున్న బీసీ, ఎస్సీ సంఘాల నాయకులు

### పుట్ట మధూకర్‌కే సమాజ్ వాది మద్దతు

మంథని, నవంబర్ 23: బీసీ బిడ్డ పుట్ట మధూకర్‌కే సమాజ్‌వాది పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారం తిరుపతియాదవ్ ప్రకటించారు. మంథని ప్రెస్ క్లబ్‌లో గురువారం ఆయన మాట్లాడారు. దేశంలో అనేక సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీలు బలహీన వర్గాలను తప్పుడు వాగ్ధానాలతో మోసం చేస్తూ వస్తున్నాయని మండి పడ్డారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు సింహాద్రి సూచనల మేరకు మంథనిలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా బీపీ మండల విగ్రహాన్ని మంథనిలో ఏర్పాటు చేసిన ఘనత జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌కే దక్కుతుందని కొనియాడారు. పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ నాయక త్వంలోనే బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుంద న్నారు. ఇక్కడ పెద్దపల్లి మండల అధ్యక్షుడు బత్తిని లక్ష్మణ్, జూలపల్లి మండలాధ్యక్షుడు మారం వెంకటరమణ, ఎండీ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.



మంథని : మాట్లాడుతున్న సమాజ్‌వాది పార్టీ నాయకులు




కమాన్‌పూర్ : ఈవీఎం నమూనాతో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# పుట్ట మధును గెలిపించాలని ప్రచారం

కమాన్‌పూర్, నవంబర్ 23: మంథని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు గురువవారం ప్రచారం చేశారు. మండలంలోని జూలపల్లి, నాగారంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోతో పాటు సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల, గ్రామ శాఖ నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రామగిరి నవంబర్ 23 : మంథని ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని కల్వచర్ల గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు ఈవీఎం నమూనను చూపిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొంకూరి పోశం, రేండ్ల అశోక్, సైండ్ల తిరుపతి, కొలిపాక సత్తయ్య, రేండ్ల కుమారస్వామి, వీరు కుమార్, కుడిది వేణు, జాపతి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



రామగిరి : ప్రచారం చేస్తున్న నాయకులు

### ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు

మంథని, నవంబర్: మంథని నియోజక వర్గంలోని 10 మండలాల్లో 95 మంది వృద్ధులు, దివ్యాంగులు గురువారం తమ ఓటు హక్కు వినియోగించుకున్నాని మంథని ఆర్వో హనుమానాయక్ తెలిపారు. కాగా మంథని నియోజక వర్గంలోని పది మండలాల్లో ఉన్న ఉన్న వృద్ధులు, దివ్యాంగులు పోస్టల్ బ్యాలెట్ కోసం 111 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 22,23న 65మంది వృద్ధులు, 37మంది దివ్యాంగులు, ఇతరులు 9మంది ఓటు హక్కు వినియోగంచుకునేందుకు అనుమతి వచ్చిందన్నారు. గురువారం 62 మంది వృద్ధులు, వికలాంగులు 33మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వెల్లడించారు. అదే విధంగా ఎన్నికల విధుల్లో ఉన్న వారందరూ తమ ఓటు హక్కును ఫెసిలిటేసన్ సెంటర్‌లో వినియోగించుకోవాలని కోరారు.

# కేసీఆర్ అచ్చినంకనే ఎదిగినం



పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం పెంచికల్ పేటలో మాట్లాడుతున్న అనవేన రమ్య

- పుట్ట మధన్ననే గెలిపిద్దాం
- ముప్పై, నలభై ఎకరాలు సాగు జేసుకుంటున్నం
- డెబ్బై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరగలేదు
- చిన్నప్పటి నుంచి శ్రీధర్‌బాబు ఎం చేయలేదు
- అప్పుడు రైతుబంధు లేదు, వాటర్ లేదు
- ఇప్పుడు రైతుబంధు, రైతుబీమా అత్తున్నది
- తోడబుట్టిన అన్నే పదివేలు ఇత్తలేడు..
- సీఎం సారు ఇద్దరు ఆడపిల్లలున్నా రూ. 2లక్షల కల్యాణలక్ష్మి ఇత్తున్నడు
- శ్రీధర్‌బాబును చిన్నప్పటి నుంచి జుత్తున్న
- ఆయన చేసిందిలేదు..పోయింది లేదు
- పెద్దపల్లి జిల్లా పెంచికల్ పేట్‌లో ఓ మహిళా రైతు భావోద్వేగం

మంథని, నవంబర్ 23: తెలంగాణ ప్రజలు చైతన్యాన్ని ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు తెలంగాణ ప్రభుత్వ పథకాలు, రాష్ట్రం వచ్చిన తర్వాత పెరిగిన జీవన ప్రమాణాలు, కాంగ్రెస్ పాలనలో పడ్డ కష్టాలను నిర్మోహమాటంగా కుండబద్దలు కొడుతున్నారు. ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ తన ప్రసంగాల్లో 'రాయేదో..రత్నమేదో.. అభ్యర్థి ఏవరో..ఆయన ఏ పార్టీ వాడో..ఆ పార్టీకున్న చరిత్ర ఏందో చూసి ఓటేయాలని,. ఇంటికి వెళ్లి చర్చపెట్టాలి' అని చెప్పిన మాటలతో స్ఫూర్తిపొందిన పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేటకు చెందిన అనవేన రమ్య అనే మట్టి బిడ్డ భావోద్వేగంతో నిష్కల్మషంగా తన అభిప్రాయాలను వెల్లడించారు. 70 ఏండ్ల కాంగ్రెస్ పాలన, పదేండ్ల కేసీఆర్ పాలనను పోల్చిచెప్పారు. అప్పటి కష్టాలు..ఇప్పుడు అమలవుతున్న పథకాలను ఏకరువుపెట్టారు. ఆమె మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మహిళా రైతు రమ్య మాటల్లోనే..'అరవై, డెబ్బై ఏండ్లు పాలించింది కాంగ్రెస్ పార్టీ.. కానీ మనకు నీళ్లు లేవు.. రైతుబంధు లేదు. బీమా లేదు.. నీళ్ల ప్రాబ్లం చేయవట్టి కొన్ని వేల ఎకరాల భూములు బీళ్లున్నాయి. అప్పుడు ఎవరు చూడలేదా. ఇప్పుడు శ్రీధర్‌బాబు కావాలే శ్రీధర్‌బాబు కావాలే అన్ని కొన్ని ఊళ్లల్లో అంటున్నరు. మా ఊరు గురించి కాదు.. మా ఊరు మొత్తం బీఆర్‌ఎస్సే ఉన్నది.. కాక పోతే టీవీ చానెళ్లు అన్ని సూత్తున్న. రోజు వింటున్న. నేను, మా ఆయన, మా ఇద్దరి పిల్లలం మొత్తం నలుగురం కలిసి 30 ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేసినం అన్న. పోయిన సంవత్సరం 40 ఎకరాలు సాగు చేసినం. మాకు తొమ్మిదేకరాలు సొంత భూమి ఉన్నది. కేసీఆర్ పదవిలోకి వచ్చిన తర్వాత వాటర్‌తో వ్యవసాయంలో మేము ఇంకా ఎదిగి పోయినం. పుట్ట మధన్నను గెలిపియ్యాలి. ఒక్కసారి గెలిపించి చూద్దాం.. పుట్ట మధన్నను గెలిపిద్దాం. మాది ముత్తారం మండలం మైదంబండ మా అమ్మవాళ్ల ఊరు. మేము చిన్నప్పటి నుంచి శ్రీధర్‌బాబు చూస్తాన్నం..కాక పోతే శ్రీధర్‌బాబు చేసిన పనేం లేదు. ఇప్పుడు 10 సంవత్సరాల నుంచి కేసీఆర్ వచ్చి రైతు బంధు, రైతు బీమా, నీళ్లు అన్ని చేసిండు. ఇవ్వన్ని చేసినప్పుడు కేసీఆర్‌ను, పుట్ట మధును ఎందుకు గెలిపించవద్దు మనం.. అదే కల్యాణలక్ష్మి మన అన్నే పెడుతులేడన్న 10వేల రూపాయలు.. మనకు ఇద్దరు ఆడపిల్లలుంటే 2,16,000 మనకు ఎందుకు ఇచ్చిండు.. ఒక చీర కావాలంటే దొరకదు కానీ 10 చీరలు తీసుకున్నం ఇప్పుడు కేసీఆర్ చేయవట్టి. పక్కింటిళ్లే మనకు 100 రూపాలు కూడా సాయం చేయరు. పెద్ద మనుషులు ఎవరైన చని పోతే ఐదు రోజుల్లో ఐదు లక్షల రూపాయలు ఆడ పెట్టి పోతున్నౖను అన్న. మనం ఎందుకు ఎయ్యద్దు ఓటు. పుట్ట మధన్నకు ఓటు వేయలేదంటే మన ప్రాణం పోయినట్టే. మా ఇంట్లో ఇద్దరు పిల్లలు, నా భర్త, నాది కలిపి నాలుగు ఓట్లు, మా కుటుంబం మొత్తం 12 ఓట్లు. మాయి మొత్తం పుట్ట మధన్న ఓట్లే. ఎందుకు మనం ఓటు వేయద్దు పుట్ట మధన్నకు.. నాకు అవకాశం ఇస్తే కేసీఆర్ దగ్గర కూడా మాట్లాడే దాన్ని.. అందు కోసం నేను ఆవేశం ఆపుకోలేక మంథనికి పోయిన. సర్పంచ్ గారితో మాట్లాడిన మనకు నీళ్లు ఇత్తడు. మనం ఓటు వెయ్యాలి.. ఈ సారి కచ్చితంగా పుట్ట మధన్న గెలిపియ్యాలి.. కొంచెం ఆటో.. ఇటో ఉన్నది.. ఒక్కరు కొట్లాడితే అచ్చేది కాదు.. అందరు కొట్లాడాలి..